


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఆదిలాబాద్

మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్

గురువారం 07 ఆగస్టు 2025 పేజీలు 07




## ఉపాధ్యాయుడైన జిల్లా కలెక్టర్

**- వన మహోత్సవంలో భాగంగా పాఠశాలల తనిఖీ - తరగతి గదిలో విద్యార్థులకు పాఠాలు - ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పరిశీలన - ఆరోగ్య కేంద్రాన్ని, నూతన ప్రభుత్వ ఆసుపత్రి సందర్శన**

**లక్షెట్టిపేట, ఆగస్టు 6, సూర్య మేజర్ న్యూస్:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవం -2025 కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలో పర్యటించిన జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ దౌడేపల్లి పాఠశాలలో 9వ తరగతి విద్యార్థులకు పాఠ్యాంశాలను స్వయంగా బోధించి ప్రశ్నలు అడిగి వారి పఠన సామర్థ్యాన్ని తెలుసుకున్నారు. చందారం, దౌడేపల్లి గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి తరగతి గదులు, మధ్యాహ్న భోజనం నాణ్యత,వంటశాల, పరిసరాలను పరిశీలించారు. ప్రభుత్వం నిర్ణయించిన మెనూ ప్రకారం విద్యార్థులకు సకాలంలో పౌష్టిక ఆహారం అందించాలని, వంట సమయంలో తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించాలని,విద్యార్థులకు శుద్ధమైన త్రాగునీటిని అందించాలని తెలిపారు.పాఠశాలలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. లక్షెట్టిపేట మండలం చందారం, దౌడేపల్లి, వెంకట్రావుపేట, కొత్తూరు గ్రామాలలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద నిర్వహిస్తున్న నర్సరీలు, మొక్కలు నాటే పనులు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భావితరాలకు సమతుల్య వాతావరణాన్ని అందించేందుకు ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లాకు కేటాయించిన లక్ష్యాలను 100 శాతం పూర్తి చేయాలని తెలిపారు. ( మిగితా..2 లో )

పాఠశాల పరిసరాలలో పారిశుధ్య

## నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలి

**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**

**వాంకిడి,సూర్య మేజర్ న్యూస్ :**

ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. బుధవారం



జిల్లాలోని వాంకిడి మండలం కిరిడీ గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి మధ్యాహ్నం ( మిగితా..2 లో )

## ఎస్బిఐ సేవలు అభినందనీయం - జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్, సూర్య మేజర్ న్యూస్:**

స్థానిక స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి సౌజన్యంతో నిర్మాణ్ ఫౌండేషన్ వారి సహకారంతో,బుధవారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల బంగారు గూడ యందు బ్యాగులు, స్కూల్ కిట్ పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలలో



చదివేటువంటి పేద విద్యార్థులకు సదుపాయాలు కల్పించాలనే ఉద్దేశంతో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు నిర్మాణ్ సంస్థ వారి సహకారంతో పాఠశాలలోని విద్యార్థులకు త్రాగునీరు శుద్ధి చేసే వాటర్ ప్యూరిఫైయర్, ,అయిదు అల్మారాలు, 155 స్కూల్ బ్యాగులు ,155 జతల స్కూల్ షూస్ పాఠశాలకు ,2 హెచ్ పి కంప్యూటర్ లు ఒక మైక్ సెట్ ను, పాఠశాల బ్యాగులో పది నోట్బుక్కులు ఒక పెన్నుల ప్యాకెట్టు, ఒక పెన్సిల్ బాక్స్ ఒక పరీక్ష అట్ట ,ఒక లాంగ్ స్కేలు జామెంట్రీ బాక్స్ ,మరియు వాటర్ బాటిల్ కలవు. వీటన్నిటిని వారు విరాళంగా ఇవ్వడం జరిగింది. దీనిలో భాగంగాకలెక్టర్ 5 వ తరగతి గణిత పాఠ్యంశం ఉపాధ్యాయుడు బోదిస్తున్నపుడు గమనించి, వర్క్ బుక్ లను పరిశీలించి సంతృప్తి చెంది కొన్ని సలహాలు ఇవ్వడం జరిగింది తెలంగాణ స్కూల్ ఎడ్యుకేషన్ అప్ లో నమోదు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో రామచంద్రరావు, రీజినల్ మేనేజర్, ఆదిలాబాద్ లీడ్ బ్యాంకు మేనేజర్ ఉత్పల్ కుమార్,, బాలకృష్ణ ,మేనేజర్ (మానవ వనరులు), విద్యాశాఖ అధికారి కార్యాలయ సెక్టర్ అధికారులు ,



ప్రధానోపాధ్యాయురాలు గంగాదేవి, ఉపాధ్యాయులు రాజేశ్వర్, ప్రశాంత్, సుదర్శన్విద్యార్థిని విద్యార్థులు విద్యార్థుల తల్లి తండ్రులు పాల్గొన్నారు.

తల్లిపాలు పసిపిల్లలకు

## అమృతం లాంటిది సి.డి.పి ఓ.

**ఉట్నూర్, సూర్య మేజర్ న్యూస్ :**

తల్లి పాలు పసి పిల్లలకు అమృతం లాంటిదని, ప్రసవం అయిన వెంటనే పిల్లలకు



అందించే ముర్రుపాలు ఎంతో శ్రేయస్కరమని సి.డి.పి.ఓ.అన్నారు. ( మిగితా...2 లో )

పాఠశాలల్లో నైపుణ్యాభివృద్ధి పై

## దృష్టి సారించాలి

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



**నిర్మల్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంపొందేలా బోధన కొనసాగించాలన్నారు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్. బుధవారం నిర్మల్ గ్రామీణ మండలంలోని రత్నాపూర్ కాండ్లి గ్రామ ప్రభుత్వ జడ్పీ హై స్కూల్ను కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా తరగతులను పరిశీలించి, విద్యార్థుల హాజరుతోపాటు పాఠ్యపుస్తకాలు, యూనిఫాంల సరఫరాపై ఆరా తీశారు. విద్యార్థులతో మాట్లాడిన కలెక్టర్, వారికి పాఠాలు చదివించడంతో పాటు లెక్కలు చేయించారు. పదవ తరగతి విద్యార్థులను ఉద్దేశించి బోర్డు పరీక్షల్లో ఉత్తమ ఫలితాల కోసం ఇప్పటినుంచే పకడ్బందీగా సన్నద్ధ మవాలని సూచించారు. ( మిగితా...2 లో )

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని పరిశీలించిన కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్,ఆగస్టు 06,సూర్య మేజర్ న్యూస్ :** నిర్మల్ గ్రామీణ మండలంలోని రత్నాపూర్ కాండ్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను బుధవారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో కలెక్టర్ మాట్లాడుతూ, ఇంటి నిర్మాణ పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. దశలవారీగా పనులు పూర్తయిన వెంటనే ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుందన్నారు. ఇంటి నిర్మాణాన్ని వేగంగా, నాణ్యంగా పూర్తి చేసుకోవాలని సూచించారు.అలాగే గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇండ్ల వివరాలను కలెక్టర్ సమీక్షించారు. ఇసుక సహా ఇతర నిర్మాణ ముడి సరుకుల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సంతోష్, ఎంపీడీవో గజానన్, ఏఈ, అధికారులు పాల్గొన్నారు.



## తెలంగాణ స్ఫూర్తి ప్రధాత ఆచార్య కొత్తపల్లి జయశంకర్ - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల, సూర్య మేజర్ న్యూస్ :**

తెలంగాణ సాధన ఉద్యమంలో ప్రజా చైతన్యానికి విశేష కృషి చేసిన తెలంగాణ స్ఫూర్తి ప్రధాత ఆచార్య కొత్తపల్లి జయశంకర్ అని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం ప్రొఫెసర్ జయశంకర్ 91వ జయంతి సందర్భంగా జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన వేడుకలలో జిల్లా అదనపు కలెక్టర్ పి.చంద్రయ్య, జిల్లా అధికారులతో కలిసి హాజరై జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమాలలో తన వంతు పాత్ర పోషించి ప్రజా చైతన్యానికి విశేష కృషి చేసిన తెలంగాణ సిద్ధాంత కర్త ఆచార్య జయశంకర్ తెలంగాణ ప్రజల గుండెల్లో సదా స్మరణీయుడని అన్నారు. చిన్నతనం నుండి ప్రశ్నించడం అలవాటుగా చేసుకొని తెలంగాణ ప్రజల హక్కులను కాపాడేందుకు, నీరు-నిధులు-నియామకాలలో అసమానతలను తొలగించేందుకు ప్రజలను చైతన్యపరిచేందుకు పుస్తకాలు రచించారని, తన రచనలతో గ్రామగ్రామన తెలంగాణ వాదాన్ని తీసుకువెళ్ళడంలో కృషి చేశారని అన్నారు. మహనీయుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని, రాష్ట్ర అభివృద్ధికి ముందుకు సాగాలని తెలిపారు. అనంతరం మంగళవారం రాత్రి హఠాన్మరణం చెందిన నెన్నెల మండల తహశిల్దార్ జ్యోతి మృతికి సంతాపంగా అందరు 2 నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com



# ఉపాధ్యాయుడైన జిల్లా కలెక్టర్

- వన మహోత్సవంలో భాగంగా పాఠశాలల తనిఖీ
- తరగతి గదిలో విద్యార్థులకు పాఠాలు
- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పరిశీలన
- ఆరోగ్య కేంద్రాన్ని, నూతన ప్రభుత్వ ఆసుపత్రి సందర్శన

మొదటి పేజీ తరువాయి...



శాఖల వారీగా కేటాయించిన లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు సమన్వయంతో కృషిచేసి మొక్కలు నాటి సంరక్షించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. నిరుపేదలకు గూడు కల్పించే ఉద్దేశంతో ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు పథకంలో భాగంగా అర్హులైన లబ్ధిదారులకు కేటాయించిన ఇండ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని తెలిపారు. లబ్ధిదారులు నిబంధనల ప్రకారం 600 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇల్లు నిర్మించుకోవాలని, 4 దశలలో బిల్లులు సంబంధిత లబ్ధిదారుల ఖాతాలలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. గృహ నిర్మాణ శాఖ అధికారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ దశలవారీగా పనుల పురోగతి ఫోటోలను పోర్టల్ లో నవీకరించాలని తెలిపారు. వెంకట్రావుపేట గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వార్డులు, మందుల నిల్వలు, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వర్షాకాలం అయినందున అంటువ్యాధులు, విష జ్వరాలు ప్రబలకుండా పాటించవలసిన జాగ్రత్తలను ప్రజలకు వివరించాలని తెలిపారు. అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని, వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, ఆసుపత్రిలోని వార్డులు, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. ప్రజలకు శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, ఈ క్రమంలో నీటి ట్యాంక్ మరమ్మత్తు పనులను వెంటనే చేపట్టి నీటి సరఫరాను పునరుద్ధరించాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి పిల్లలకు అందిస్తున్న సదుపాయాలను పరిశీలించారు. మహిళలు, పిల్లల సంక్షేమంలో భాగంగా అంగన్వాడి కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలు, పిల్లలు, కిశోర బాలికలకు సకాలంలో పౌష్టిక ఆహారం అందించాలని తెలిపారు. పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఎదుగుదల లోపం ఉన్న పిల్లలను గుర్తించి వారికి అవసరమైన మందులు, పౌష్టిక ఆహారం అందించి వారిని సాధారణ స్థితికి తీసుకువచ్చే విధంగా కృషి చేయాలని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి వార్డులు, మందుల నిల్వలు, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించి వైద్యాధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి సరోజ, ఎ. పి. ఓ. వేణుగోపాల్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల పరిసరాలలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలి - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

మొదటి పేజీ తరువాయి...

భోజనం నాణ్యత, వంటశాల, తరగతి గదులు, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలం దృష్ట్యా పాఠశాలలలో పారిశుధ్య నిర్వహణ సమర్ధవంతంగా చేపట్టాలని అధికారులకు




సూచించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని, కట్టెల పొయ్యి కాకుండా గ్యాస్ పొయ్యిపై ఆహారాన్ని తయారు చేయాలని, ఆహారం తయారీలో తాజా కూరగాయలు, నిత్యవసర సరుకులను వినియోగించాలని తెలిపారు. 10వ తరగత విద్యార్థులతో విద్యాభ్యాసనపై మాట్లాడి వారి పఠన సామర్థ్యాలను తెలుసుకున్నారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు రుచికరమైన భోజనాన్ని అందించాలని, విద్యార్థులు గైర్హాజరు కాకుండా ప్రతిరోజు పర్యవేక్షించాలని, విద్యార్థుల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. 10వ తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని, సబ్జెక్టులలో వెనుకబడిన వారిని గుర్తించి వార్షిక పరీక్షలకు ఇప్పటి నుండి సన్నద్ధం చేయాలని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో పాఠ్యాంశాలను బోధించాలని, విధుల పట్ల సమయపాలన పాటించాలని తెలిపారు. ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాల సాధన దిశగా ఏకాగ్రతతో కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారి ఉదయ్ బాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో నైపుణ్యాభివృద్ధి పై దృష్టి సారించాలి - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

మొదటి పేజీ తరువాయి....

విద్యార్థులు రూపొందించిన భారతదేశ భౌగోళిక పటాన్ని పరిశీలించి మెచ్చుకున్న కలెక్టర్, ప్రతి పాఠశాలలో ఇలాంటి పటాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలలో మధ్యాహ్న భోజన ఏర్పాట్లను పరిశీలించిన



కలెక్టర్, విద్యార్థులకు స్వయంగా భోజనం వడ్డించారు. నాణ్యమైన, రుచికరమైన ఆహారాన్ని ప్రతిరోజూ అందించాలన్నారు. వంటకు కట్టెల పొయ్యి బదులుగా ఎల్పీజీ వాడాలని సూచించారు. వంటగది, డైనింగ్ హాల్, నిల్వ గదులు పరిశుభ్రంగా ఉండాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఆరవ తరగతి విద్యార్థిని అక్షయ కలెక్టర్ ఫోటో ఆధారంగా గీసిన బొమ్మను అందించగా, కలెక్టర్ విద్యార్థినిని ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం విద్యార్థులతో కలిసి మొక్కలు నాటి నీరు పోసిన కలెక్టర్, వాటి సంరక్షణలో విద్యార్థుల భాగస్వామ్యం కీలకమన్నారు. కిచెన్ గార్డెన్‌లో విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి కూరగాయల విత్తనాలను నాటారు. అక్కడ పండే కూరగాయలను మధ్యాహ్న భోజనంలో వినియోగించాలని కలెక్టర్ సూచించారు. ఈ తనిఖీలో జిల్లా విద్యాశాఖ అధికారి పి. రామారావు, తహసిల్దార్ సంతోష్, ఎంపీడీవో గజానన్, ఎంఈఓ వెంకటేశ్వర్లు, అధికారులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలు పసిపిల్లలకు అమృతం లాంటిది సి. డి. పి. ఓ.

మొదటి పేజీ తరువాయి...

బుధవారం తల్లిపాల వారోత్సవాలలో భాగంగా సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ పరిధిలోని శ్యామ్ పూర్ కేంద్రంలో తల్లిపాల ఆవశ్యకత, ప్రయోజనాలపై సూపర్ వైజర్ చిత్రకళ, అంగన్వాడి టీచర్ లతో కలిసి గర్భిణులు, బాలింతలకు అవగాహన కల్పించారు. పసిపిల్లలకు తల్లి పాలు ఎంతో శ్రేయస్కరమని, తల్లిపాల కారణంగా పిల్లలలో రోగ నిరోధక శక్తి పెంపొందుతుందని, 6 నెలల వరకు తల్లిపాలు ఇవ్వాలని తెలిపారు. పిల్లల ఆరోగ్యం పై తల్లి పాల ప్రభావం అధికంగా ఉంటుందని, పాలు ఎక్కువగా ఉత్పత్తి కావాలంటే ప్రత్యేకమైన పౌష్టికాహారం తీసుకోవాలని, పిల్లలకు పాలు పట్టే విధానాలపై వివరించారు. చిన్నపిల్లల ఆరోగ్యం విషయంలో తల్లితండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఇండ్లు, పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పిల్లలకు ఆహారం ఇచ్చే సమయంలో శుభ్రత పాటించాలని తెలిపారు. పిల్లలు, బాలింతలు, గర్భిణులు ప్రతిరోజు అంగన్వాడీ కేంద్రంలో అందించే పౌష్టికాహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలింతలు, గర్భిణులు పాల్గొన్నారు.

### విద్యార్థులకు చేరువలో

## పాఠశాల ఏర్పాటుకు చర్యలు

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్.

**బెల్లంపల్లి, ఆగస్టు 06, సూర్య మేజర్ న్యూస్:**



ప్రభుత్వం విద్యారంగ బలోపేతం దిశగా చేపడుతున్న కార్యక్రమాలలో భాగంగా విద్యార్థులకు చేరువలో పాఠశాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని బెల్లంపల్లి పట్టణంలోని రామ్ నగర్ ప్రాంతంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ద్వారా అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు అవసరమైన సదుపాయాలను కల్పిస్తూ నాణ్యమైన విద్యను అందించే దిశగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. మరమ్మత్తులు అవసరం కలిగిన పాఠశాల భవనాలకు యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తు పనులు చేపట్టి పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో రామ్ నగర్ లో గతంలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల భవనం శిథిలమైనందున, స్థానిక విద్యార్థులకు విద్యను అందించేందుకు నూతనంగా పాఠశాలను ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## మండల పరిషత్ కార్యాలయంలో సమీక్ష సమావేశం

**వాంకిడి ఆగస్టు 6,సూర్య మేజర్ న్యూస్**

వాంకిడి మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయంలో బుధవారం పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడివో ప్రవీణ్ కుచూర్ మాట్లాడుతూ గ్రామాల్లో



పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. వనమహోత్సవం, పిఎంఎస్బివై, జాబ్ కార్డుల అప్డేట్, వెదురు ప్లాంటేషన్, పిఎం జన్మన్, ఇంటి పన్ను వసూలు, పీఎం ఆవాస్, ఇందిరమ్మ ఇల్లు తదితర అంశాలపై మాట్లాడారు. గ్రామాల్లో ప్రజలు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపివో శ్రావణ్ కుమార్, ఈసి మోసిన్, తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలు శిశువుకు అమృత తుల్యం

**కడెం, ఆగస్టు 6,సూర్య మేజర్ న్యూస్ :**




కడెం మండలం నచ్చన్ ఎల్లాపూర్ అంగన్వాడీ కేంద్రంలో బుధవారం అంగన్వాడీ టీచర్ లక్ష్మీ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలకు,బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యత పై ఏఎన్ఎంలు లక్ష్మీ,నిహారిక,రేణుక వైద్య సిబ్బంది అవగాహన కల్పించారు.పుట్టిన బిడ్డకు మొదటి గంటలోనే తల్లిపాలు పట్టించాలని, నవజాత శిశువులకు తల్లిపాలే శ్రేష్టమన్నారు. తల్లిపాల వల్ల శిశువుకు రోగనిరోధక శక్తి, మేధాశక్తి పెరుగుతుందని వివరించారు. గర్భిణీ స్త్రీలు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ఉపాధ్యాయురాలు గంగాదేవి,కార్యదర్శి శాంత, గర్భిణీలు,బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## ఐదుగురు పేకాటరాయిడ్లు, ఒక గుడుంబా రాయుడు అరెస్ట్

**తలమడుగు ఆగస్టు 6 సూర్య మేజర్ న్యూస్:**

ఒకే గ్రామ శివారులో ఐదుగురు పేకాటరాయిలు పై గుడుంబా అమ్ముతున్న ఒక వ్యక్తి పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రాధిక తెలిపారు. తలమడుగు మండలంలోని కోసాయి గ్రామ శివారులో గల గుడుంబా కాస్తున్న వ్యక్తి అదే శివారులో కొంతమంది పేకాట ఆడుతున్నారని విశ్వసనీయ సమాచారం మేరకు, తలమడుగు మండల ఎస్సై రాధిక ఆధ్వర్యంలో దాడులు చేయగా కోసాయి శివారు ప్రాంతంలో ఐదుగురు వ్యక్తులు పేకాట ఆడుతుండగా పట్టుబడ్డారు. వారి దగ్గర రూ.1100 నగదు సీజ్ చేసి కేసు నమోదు చేయడం జరిగింది. దానితోపాటు అదే శివారు ప్రాంతంలో గుడుంబా అమ్ముతున్నారని సమాచారం మేరకు పోలీస్ సిబ్బంది రైడ్ చేయగా శ్రీరామ్ మాధవరావు గుడుంబా అమ్ముతూ పట్టుబడ్డారు. అతనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రాధిక తెలియజేశారు.

# ఈ నెల 11న జిల్లాలోని పిల్లలందరికీ నులిపురుగుల నిర్మూలన మాత్రలు

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల బ్యూరో , సూర్య మేజర్ న్యూస్ :** ఈ నెల 11వ తేదీన జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవంలో భాగంగా జిల్లాలోని 1 సం. నుండి 19 సం. వయస్సు గల పిల్లలందరికీ నులిపురుగుల నిర్మాలన (ఆల్బండజోల్ మాత్రలు అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్ నుండి జూమ్ మీటింగ్ ద్వారా సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 1 నుండి 19 సం౹ల వయస్సు గల పిల్లలు 1 లక్షా 58 వేల 480 మంది ఉన్నారని, వీరందరికీ ఆల్బండజోల్ మాత్రలు తినిపించాలని, జిల్లాలోని 650 మంది ఆశా కార్యకర్తలు,914 మంది అంగన్వాడీ కార్యకర్తల ద్వారా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 11వ తేదీన 1-19 సం.ల వయస్సు పిల్లలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, భోజనం చేసిన తరవాతనే ఆల్బండజోల్ మాత్రలు చప్పరించాలని, శుద్ధమైన త్రాగునీటిని అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. ఏమైనా సైడ్ ఎఫెక్ట్స్ ఉన్నట్లయితే అత్యవసర పరిస్థితులలో సామాజిక ఆరోగ్య కేంద్రానికి / జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలని తెలిపారు. 1-2 సం.ల వయస్సు గల పిల్లలకు ఆల్బండజోల్ సగం మాత్రను చూర్ణం చేసి అందించాలని, 2-3 సం.ల వయస్సు గల పిల్లలకు ఆల్బండజోల్ మాత్రను పూర్తిగా చూర్ణం చేసి అందించాలని, 3 సం.ల కంటే ఎక్కువ వయస్సు పిల్లలందరికీ ఆల్బండజోల్ మాత్రలు సరిగా నమిలి, చప్పరించి, శుద్ధమైన త్రాగునీటితో మింగించాలని, ఎట్టి పరిస్థితులలో ఆల్బండజోల్ మాత్రను ఇంటికి ఇవ్వరాదని తెలిపారు. నులి పురుగులు పిల్లల ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయని, ఇవి మానవ పేగులలో జీవించగల పరాన్నజీవులని, పాదరక్షలు లేకుండా ఆడటం, బహిరంగ మల విసర్జన, మురికి చేతుల ద్వారా వ్యాపిస్తాయని, ఈ కారణంగా పోషకాహార లోపం, రక్తహీనత, ఆకలి లేకపోవడం, కడుపునొప్పి, వికారం, వాంతులు, బలహీనత, బరువు తగ్గడం జరుగుతుందని తెలిపారు. పిల్లలలో నులిపురుగుల నిర్మూలన కొరకు ఆల్బండజోల్ మాత్రను వాడటం వలన మెరుగైన పోషకాహార స్థితి,శక్తి పెంపొందుతుందని,తద్వారా ఆరోగ్యకరమైన సమాజం, పాఠశాలలో మెరుగైన హాజరు, అభ్యాసన పెరుగుతుందని తెలిపారు. "ఆరోగ్యకరమైన పిల్లలు ఆరోగ్యకరమైన దేశం" నినాదంతో ప్రచారం నిర్వహించాలని తెలిపారు. 11వ తేదీన మాత్రలు తీసుకోని పిల్లలకు 18వ తేదీన అందించడం జరుగుతుందని తెలిపారు.




జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలలో పిల్లలందరికీ ఆల్బండజోల్ మాత్రల పంపిణీ కొరకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. మున్సిపాలిటీల ద్వారా ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని, ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి తమ పరిధిలో టాం-టాం చేయాలని తెలిపారు. జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారి డా. హరీష్ రాజ్ ఆధ్వర్యంలో ఉప వైద్యాధికారి డా. అనిత, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లుతో కలిసి నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం సంబంధిత గోడప్రతులను ఆవిష్కరించారు.

## తెల్ల రేషన్ కార్డుదారులకు 14 రకాల సరుకులను అందించాలి


**కెరెమెరి, సూర్య మేజర్ న్యూస్ :** ప్రభుత్వహామీల ప్రకారంగా తెల్ల రేషన్ కార్డు దారులకు 14 రకాల నిత్యవసర సరుకులు అందించాలని సిఐటియు మండల కన్వీనర్ కుటికల ఆనందరావు అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం



ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ప్రజలకు అనేక హామీలు ఇవ్వడం జరిగిందన్నారు. అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్న ఇచ్చిన హామీలను అమలు చేయలేదు.ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించలేదు, నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు ఇవ్వలేదు, పెరుగుతున్న నిత్యవసర సరుకుల ధరలను అరికట్టడంలో ఈ ప్రభుత్వాలు విఫలం చెందాయి.పెరిగిన ఖర్చులు అరాకోర ఆదాయంతో ప్రజలు జీవనం గడుపుతున్నారు. వీరిని ఆదుకోవడం కోసం ప్రభుత్వాలు ఎలాంటి చర్యలు చేపట్టడం లేదు.అదేవిధంగా వృద్ధులకు, వితంతువులకు,చేతివృత్తిదారులకు, వికలాంగులకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రూ:4000/రూ:6000/ పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చింది. రెండు సంవత్సరాలు కావస్తున్న ఇచ్చిన హామీని అమలు కాలేదు. గడిచిన రెండు సంవత్సరాల బకాయిలో ఉన్న పేన్షన్ తక్షణమే చెల్లించాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారంగా పెన్షన్ చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తిరసుల్ల సంతోష్ పొర్ల స్వామి వెంకటేష్ పొర్ల శ్రీనివాస్ అక్తర్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లు నాణ్యత పాటించి నిర్మించుకోవాలి

**ఉట్నూర్ సూర్య మేజర్ న్యూస్ :** ఉట్నూర్ మండలంలోని నాగపూర్ గ్రామంలో రాష్ట్ర ఎస్టీ సెల్ కన్వీనర్ సునీల్ జదవ్ పర్యటించి గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ళను పరిశీలించటం జరిగింది. ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడుతూ నాణ్యత పాటించి ఇల్లు నిర్మించుకోవాలని



దశలవారీగా బిల్లులు చెల్లించడం జరుగుతుందని ఆయన అన్నారు. నిరుపేదల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడు ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు బీసీ సెల్ మండల అధ్యక్షులు శ్రీరాములు, నాయకులు మహేందర్ ,శివాజీ, తదితరులు ఉన్నారు.

## ఘనంగా జయశంకర్ జయంతి

**సిరికొండ ,ఆగస్టు 6 సూర్య మేజర్ న్యూస్**


తెలంగాణ రాష్ట్ర సిద్ధాంత కర్త మలి దశ తెలంగాణ ఉద్యమానికి దిక్సూచి ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు సిరికొండ మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో బుధవారం జయశంకర్ చిత్రపటానికి పూలమాల



వేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో తహశీల్దార్ తుకారాం, డిప్యూటీ తహశీల్దార్ ఉపేంద్ర, రెవిన్యూ సిబ్బంది గణేష్, పోశెట్టి, రాజేశ్వర్, వసంతరావు, అమోల్, దేవిదాష్, చందు , విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## కవ్వాల్ టైగర్ జోన్ లో ఆంక్షలను ఎత్తివేయాలని చేపట్టిన దీక్షకు మద్దతు తెలిపిన సిపిఐ

**జన్నారం, ఆగస్ట్ 06, సూర్య మేజర్ న్యూస్ :** కవ్వాల్ టైగర్ జోన్ లో అటవీ అధికారులు విధించిన ఆంక్షలను ఎత్తివేయాలని నిరసిస్తూ జన్నారంలో శ్రీరాముల భూమాచారి, అజ్మీర బద్రీ నాయక్ లు చేపట్టిన రిలే దీక్షకు సిపిఐ నాయకులు మద్దతు తెలిపారు. బుధవారం సిపిఐ నాయకులు దీక్షా శిబిరానికి వెళ్లి కొద్దిసేపు దీక్షలో కూర్చున్నారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కలందర్ ఖాన్ మాట్లాడుతూ రిలే దీక్ష చేపట్టి 22 రోజులు అయినప్పటికీ అధికారులు గానీ ప్రజా ప్రతినిధులు గాని పట్టించుకోకపోవడం ఏమిటని ప్రశ్నించారు.జన్నారంతో పాటు కడెం,దండేపల్లి, ఖానాపూర్, దస్తురాబాద్ మండలాల ప్రజలు భారీ వాహనాలను అనుమతించకపోవడంతో అభివృద్ధి చెందే అవకాశం లేదని, ఈ విషయాన్ని అధికారులు ఎందుకు దృష్టి సారించడం లేదో అర్ధం కావడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రజలకు ఉపయోగపడని చట్టాలను పక్కనపెట్టి, ప్రజలకు ఉపయోగపడే చట్టాలను అమలు చేయాలని కోరారు.రిలే దీక్షలో మండల కార్యదర్శి దాసరి తిరుపతి, జిల్లా సమితి సభ్యులు దేవి పోచన్న, మండల కన్వీనర్ విజయ్ లు పాల్గొన్నారు.




## తెలంగాణ స్ఫూర్తిదాత ప్రొఫెసర్ జయశంకర్ - అదనపు ఎస్పీ సురేందర్ రావు

**ఆదిలాబాద్, సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ ఉద్యమానికి మలి దశలో ఊపిరి పోసిన ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సదా స్మరణీయులు అని అదనపు ఎస్పీ బి సురేందర్ రావు తెలిపారు. బుధవారం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు జిల్లా



పోలీసు ముఖ్య కార్యాలయంలో ఆచార్య జయశంకర్ జయంతి సందర్భంగా ఆయనను స్మరించుకున్నారు. సిబ్బందికి జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు అందరూ ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పుష్పాలంకరణ చేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్స్, కార్యాలయాలలో జయశంకర్ జన్మదిన ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నట్లు తెలిపారు. ఆచార్య జయశంకర్ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి ఎంతగానో కృషి చేశారని గుర్తు చేశారు. ఆచార్య జయశంకర్ సార్ దూరదృష్టి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాతనే అవుతుందని గుర్తించి రాష్ట్ర సాధనకు తొలి దశలో, మలిదశలో ముందుండి నడిపించారని తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణకు జరిగే అన్యాయాన్ని గుర్తించి రాష్ట్రం ఏర్పడితే ఉద్యోగాలు, ఉపాధి, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి త్వరగా సాధ్యమవుతుందని ప్రొఫెసర్ జయశంకర్ సార్ రాష్ట్ర సాధనకు తన చివరి రోజు వరకు పోరాడారని స్మరించుకున్నారు.తెలంగాణ సిద్ధాంతకర్తగా పేరుపొందిన ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ (ఆగష్టు 6, 1934 – జూన్ 21, 2011) హనుమకొండ జిల్లా, ఆత్మకూరు మండలం పెద్దాపూర్ గ్రామశివారు అక్కంపేటలో జన్మించారు. తెలుగు, ఉర్దూ, హిందీ, ఇంగ్లీషు భాషల్లో మంచి ప్రావీణ్యం ఉన్న జయశంకర్ తెలంగాణ ఉద్యమానికే తన జీవితాన్ని అంకితం చేసి ఆజన్మ బ్రహ్మచారిగా జీవించారు. ఆర్థికశాస్త్రంలో పీహెచ్‌డి పట్టా పొంది, ప్రిన్సిపాల్‌గా, రిజిస్ట్రార్‌గా పనిచేసి కాకతీయ విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ వరకు ఉన్నత పదవులు పొందారు. 1969 తెలంగాణ ఉద్యమంలోనూ, అంతకు ముందు నాన్ ముల్కీ ఉద్యమంలో, సాంబార్- ఇడ్లీ గోబ్యాక్ ఉద్యమంలో పాల్గొన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతపై పలు పుస్తకాలు రచించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కళ్ళారా చూడాలని తరుచుగా చెప్పే జయశంకర్ 2011 జూన్ 21న ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు ముందే మరణించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డిఎస్పీలు పోతారం శ్రీనివాస్, కమతం ఇంద్ర వర్ధన్, పోలీసు ముఖ్య కార్యాలయం ఏవో భక్త ప్రహ్లాద్, సూపర్డెంట్లు సులోచన, సంజీవ్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు డి వెంకటి, టి మురళి, ఎన్ చంద్రశేఖర్, ఇన్స్పెక్టర్ గుణవంతరావ్, డిసిఆర్బి, పోలీసు కార్యాలయ సిబ్బంది, ఎన్ఐబి ఫింగర్ప్రింట్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా భవన్ కు కాలినడకన పోడు రైతుల ర్యాలీ

**చింతలమానేపల్లి, ఆగస్టు 6, సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని దిందా గ్రామస్తుల పోడు భూముల సాధన కై చలో హైదరాబాద్ అంటూ ర్యాలీ నీ చేపట్టారు. దిందా నుండి హైదరాబాద్ ప్రజా




భవన్ కు బుధవారం కాలినడకన బయలుదేరిన పోడు రైతులు.. తమ పోడు భూములు సాధించుకునే వరకు పోరాటం చేస్తామని పోడు భూముల రైతులు అన్నారు. పలు గ్రామస్తుల రైతులు కాలి నడకన బయలుదేరిన దిందా గ్రామ పోడు రైతులకు చల్లటి పానీయాలు ఇస్తూ సాగనంపుతున్నారు.

## కలమడుగులో తల్లిపాల వారోత్సవాలు

**జన్నారం, ఆగస్ట్ 06, సూర్య మేజర్ న్యూస్ :** తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా జన్నారం మండలం కలమడుగు-1 అంగన్వాడీ కేంద్రంలో బుధవారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భం దాల్చిన మహిళను ఐసిడిఎస్ సూపర్వైజర్ కవిత, అంగన్వాడీ టీచర్లు పౌష్టికాహారాన్ని అందజేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు మొదటి వ్యాక్సిన్ అని బిడ్డ పుట్టిన మొదటి గంటలో పాలు పట్టాలని, మొదటగా వచ్చే పాలను ముర్రు పాలు అంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో గర్భిణీలు, పిల్ల తల్లులు, ఇంధన్ పల్లి సెక్టార్ అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.



# భూ భారతి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

## -జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ ఆగస్టు 6, సూర్య మేజర్ న్యూస్.**

భూభారతి గ్రామ రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులన్నింటిని వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశం మందిరంలో భూభారతి దరఖాస్తుల పరిష్కారం పై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మండలాల వారిగా ఇప్పటివరకు పరిష్కరించిన భూభారతి దరఖాస్తుల వివరాలను తహసీల్దారులను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ లో ఉన్న దరఖాస్తులన్నింటిని వారంలోగా పరిష్కరించాలన్నారు. దరఖాస్తులు తిరస్కరణకు గురైనట్లయితే, తిరస్కరణకు సంబంధించి




కారణాలను తప్పనిసరిగా పొందుపరచాలని తెలిపారు. అన్ని రకాల పౌర సేవలను గుర్తింపు పత్రాలను వెంటవెంటనే జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. ఆయా పత్రాల జారీ ప్రక్రియలో ఆలస్యం చేయకూడదని అన్నారు. మండలాల వారీగా పెండింగ్ లో ఉన్న కుల, ఆదాయ, నివాస, తదితర ధ్రువీకరణ పత్రాల వివరాలను తాసిల్దార్లను అడిగి తెలుసుకున్నారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ దరఖాస్తులను వెంటవెంటనే పరిశీలించాలని చెప్పారు. కష్టం మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) డెలివరీని సకాలంలో పూర్తి చేయని మిల్లర్లపై రెవెన్యూ రికవరీ చట్టాన్ని ప్రయోగించాలని అన్నారు. సదరు రైస్ మిల్లర్ల ఆస్తులు స్వాధీనం చేసుకునేందుకు వినగాడ వద్దని చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీవోలు రత్నకళ్యాణి, కోమల్ రెడ్డి, ఏడి సర్వే & ల్యాండ్ రికార్డ్ ఆర్ సుదర్శన్, పిడి హౌసింగ్ రాజేశ్వర్, తహసీల్దార్లు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

**మందమర్రి, ఆగస్టు 6, సూర్య మేజర్ న్యూస్.**

తెలంగాణ సిద్ధార్థకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలు పట్టణ పురపాలక సంఘం కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.




బుధవారం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జయంతి వేడుకల్లో జయశంకర్ చిత్రపటానికి మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల స్వరాష్ట్ర ఆకాంక్షను ప్రపంచానికి చాటిన మహాజ్ఞాని అని, స్వరాష్ట్ర సాధన కోసం అలుపెరుగని పోరాటం చేసిన మహనీయులు, స్వరాష్ట్ర స్ఫూర్తి ప్రదాత, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటే ఊపిరిగా బతికిన అమరజీవి ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ ఉద్యమానికై తన జీవితాన్ని అంకితం చేసిన ఆజన్మ బ్రహ్మచారి అని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ టి రాజేశ్వరి, రెవెన్యూ అధికారి పి కృష్ణ ప్రసాద్, సీనియర్ అసిస్టెంట్లు బి శ్రీనివాస్, డి మహేష్, జూనియర్ అకౌంటెంట్లు వెంకటేష్, శ్రీకర్, జూనియర్ అసిస్టెంట్ పూర్ణచందర్, పబ్లిక్ హెల్త్ వర్కర్ సిహెచ్ రాజశేఖర్, పర్యావరణ ఇంజనీర్ ఎం గోపికృష్ణ, డేటా ప్రాసెసింగ్ అధికారి బి శ్యాంబాబు, హెల్త్ అసిస్టెంట్ ఎం ఏ సమీర్, ఇన్చార్జి టౌన్ మిషన్ కోఆర్డినేటర్ రఘురాం, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**బిఆర్ఎస్ ఆధ్వర్యంలో**

తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలను బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జే రవీందర్ అధ్యక్షతన బుధవారం పట్టణంలోని టీబీజీకేఎస్ యూనియన్ కార్యాలయం ముందర ఆచార్య కొత్తపల్లి ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చెన్నూరు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ డాక్టర్ రాజా రమేష్ హాజరై మాట్లాడుతూ జయశంకర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి



చేయాలని, స్వరాష్ట్ర సాధనకు ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, టీబీజీకేఎస్ యూనియన్ నాయకులు, వార్డు అధ్యక్షులు, యూత్ విద్యార్థి సోషల్ మీడియా నాయకులు, మహిళ నాయకురాళ్ళు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి చదరంగం పోటీలలో గెలుపొందిన కార్మెల్ కాన్వెంట్ విద్యార్థులు

### - రాష్ట్రస్థాయి పతకాలు సాధించిన చిన్నారులు

**మంచిర్యాల, 6 ఆగస్టు, సూర్య మేజర్ న్యూస్ :**

రాష్ట్రస్థాయి చదరంగం పోటీలలో కార్మెల్ కాన్వెంట్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని కార్మెల్ కాన్వెంట్ హై స్కూల్



విద్యార్థులు ఎం. ప్రహర్ష వర్ధన్, ఆర్. సాయి మనీశ్వర్ రాష్ట్రస్థాయి చదరంగం పోటీల్లో సత్తాచాటారు. ఈ సందర్భంగా కార్మెల్ హై స్కూల్ ప్రిన్సిపల్ సిస్టర్ సారోప్య మాట్లాడుతూ చదరంగంలో ఎంతో మంది మన దేశం నుంచి గ్రాండ్మాస్టర్లుగా ఎదిగారని, మనదేశానికి చెందిన విశ్వనాథన్ ఆనంద్ గ్రాండ్ మాస్టర్గా చదరంగానికి దిశానిర్దేశం చేసిన గొప్ప ఆటగాడు. అనేక మార్లు ప్రపంచ చాంపియన్గా నిలిచిన ఏకైక వ్యక్తిగా నీరజనాలు అందుకున్నాడు. మేధాశక్తికి పదును పెట్టే ఈ ఆటలో తాజాగా మా విద్యార్థులు ఎం. ప్రహర్ష వర్ధన్, ఆర్. సాయి మనీశ్వర్ రాష్ట్రస్థాయి చదరంగం పోటీల్లో సత్తాచాటడం హర్షనీయమని అన్నారు. ఇందులో భాగంగా గెలుపొందిన విద్యార్థులకు వైస్ ప్రిన్సిపాల్ సిస్టర్ సీమ, సిస్టర్ సోఫియా ప్రశంసలు కురిపించారు. విద్యార్థుల తల్లిదండ్రులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## ప్రభుత్వ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

### - సేవలను కొనియాడిన ప్రిన్సిపాల్ ప్రముఖ విద్యావేత్త డాక్టర్ కాంపల్లి శంకర్.

**బెల్లంపల్లి, ఆగస్టు 06, సూర్య మేజర్ న్యూస్:**




బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో బుధవారం తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ ప్రముఖ విద్యావేత్త డాక్టర్ కాంపల్లి శంకర్ తోటి బోధన సిబ్బందితో కలిసి జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాల వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటులో జయశంకర్ సార్ పోషించిన పాత్ర మరువలేనిదని అన్నారు. అలాంటి మహనీయుల కృషి ఫలితంగా అవతరించిన తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఫలాలను మనమందరం పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్, వైస్ ప్రిన్సిపాల్ మేడ తిరుపతి, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ గెలుపు ఖాయం

### - భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్ర రావు.

**బెల్లంపల్లి, ఆగస్టు 06, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి నియోజకవర్గానికి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామ్ చందర్ రావు మొట్టమొదటిసారిగా బెల్లంపల్లి పట్టణానికి విచ్చేసిన సందర్భంగా జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర గౌడ్ మరియు మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి, మాజీ ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేత మరియు ఎంపీ అభ్యర్థి గుమాస శ్రీనివాస్ శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలకడం జరిగింది. అలాగే శివ ఆంజనేయ పంచముఖి ఆలయంలో పూజలు నిర్వహించినారు. అనంతరం కార్యకర్తలతో మాట్లాడుతూ నూతన రాష్ట్ర అధ్యక్ష పదవి స్వీకరించిన తర్వాత బెల్లంపల్లి నియోజకవర్గం రావడం చాలా సంతోషంగా ఉందని అలాగే ప్రతీ కార్యకర్త యొక్క ఆదరణ అభిమానం చూస్తుంటే చాలా సంతోషంగా ఉందన్నారు. అలాగే రాబోవు మండలాలలో స్థానిక



ఎన్నికల కొరకు ప్రతీ కార్యకర్త మరియు ప్రతి నాయకుడు గెలుపు కోసం పోరాటం చేస్తామని తెలియజేశారు అంతేకాకుండా స్థానిక ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ గ్రామస్థాయిలో గెలుపు ఖాయం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోయల ఏమాజీ, జిల్లా ఉపాధ్యక్షులు పులగం తిరుపతి, అసెంబ్లీ కన్వీనర్ రాచర్ల సంతోష్, బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు దార కళ్యాణి, అధికార ప్రతినిధి శ్రీకృష్ణదేవరాయలు సీనియర్ నాయకులు శేషగిరి జిల్లా కౌన్సెల్ మెంబర్ శనిగరపు శ్రావణ్, మహిళా మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి గోమస కమల మరియు మండలాల కార్యకర్తలు, నాయకులు పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

## తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్

### - జిఎం జి దేవేందర్

**మందమర్రి, ఆగస్టు 6, సూర్య మేజర్ న్యూస్.**

రాష్ట్ర సాధనలో దిశా నిర్దేశం చేసినటువంటి గొప్ప వ్యక్తి తెలంగాణ జాతిపిత, సిద్ధాంత కర్త, ప్రొఫెసర్ జయశంకర్ అని ఏరియా జనరల్ మేనేజర్ జి దేవేందర్ అన్నారు. బుధవారం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో జిఎం జి దేవేందర్ అధ్యక్షతన ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతివేడుకలను ప్రారంభించి, వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ జి దేవేందర్ మాట్లాడుతూ ముందుగా ఆచార్య జయశంకర్ జయంతి ఉత్సవాలలో పాలు పంచుకుంటున్న యూనియన్ నాయకులకు, హెచ్ఓడి లకు, ఉద్యోగులకు, మహిళ ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలియజేసారు. జయశంకర్ ప్రొఫెసర్ గా పని చేసి ఎన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించారని, తెలంగాణ రాష్ట్రం సాధించుకోవాలని కోరుకున్న వ్యక్తులలో ప్రధముడుగా చెప్పుకోవచ్చని వారు అన్నారు. జయశంకర్ ఆశించినట్లు మన తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకుపోయేటటువంటి మార్గంలో మనందరం మరింత కష్టపడి పని చేస్తూ ముందుకు వెళ్లాలని జిఎం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు జి.ఎం విజయ ప్రసాద్, ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, సి.ఎం.ఓ.ఏ.ఐ మందమర్రి ఏరియ అధ్యక్షులు రమేష్, సీనియర్ పీఓ శంకర్, జిఎం కార్యాలయ హెచ్ఓడీ అధికారులు, కార్యాలయ ఉద్యోగులు, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా ముధోల్ మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి 71 వ జన్మదిన వేడుకలు

**ముధోల్,ఆగస్ట్ 06,సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా ముధోల్ నియోజకవర్గ కేంద్రంలో బుధవారం ముధోల్ మాజీ ఎమ్మెల్యే జి. విట్టల్ రెడ్డి 71వ జన్మదిన వేడుకలు ఘనంగా పార్టీ కార్యకర్తలు నిర్వహించారు.ఈ సందర్భంగా ముధోల్ మాజీ మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు ఆయేషా అఫ్రోజ్ ఖాన్ కేక్ కట్ చేశారు.అనంతరం ఆయన



మాట్లాడుతూ సుదీర్ఘకాలంగా ప్రజల మధ్య ఉండి, వారి సమస్యలను అర్థం చేసుకుంటూ,సేవాధర్మాన్ని నిబద్ధతగా కొనసాగిస్తూ,సామాజిక న్యాయం కోసం కృషి చేస్తున్న విధానం ప్రశంసనీయం అని కొనియాడారు.ముధోల్ మాజీ జెడ్పిటిసి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రముఖ ప్రజా నాయకులు కీ శే. గడ్డిగారి గాడ్డెన్న కాక కలిగిన (ఉన్నత ఆశయాలు),సామాజిక సంక్షేమం పట్ల వారి తపన, నిరుపేదల పట్ల చూపిన సానుభూతి ఇవన్నీ మీరు వారసత్వంగా స్వీకరించి ప్రజల సేవలో నిత్యం కొనసాగుతున్న విధానం స్ఫూర్తిదాయకం అనీ అన్నారు.ముధోల్ మండల బ్రహ్మంగావ్ మాజీ సర్పంచ్ రామ్ రెడ్డి మాట్లాడుతూ ముధోల్ మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి కష్టాల్లో ఉన్నవారికి అండగా, అవసరమున్న చోట ముందుండి నిలిచే మీ వ్యక్తిత్వం ప్రజలకు భరోసానిస్తుందనీ, మీ నాయకత్వం, వినయంగా ప్రజలతో మమేకమయ్యే తత్వం, ప్రజల శ్రేయస్సు కోసం మీరు తీసుకుంటున్న చర్యలు, యువతకు మార్గదర్శిగా నిలుస్తున్నాయనీ ఆయన అన్నారు.ముధోల్ మాజీ ఎంపీటీసీ పోతన్న యాదవ్ మాట్లాడుతూ ఈ ప్రత్యేక రోజున, మీ ఆరోగ్యం, ఆయుష్షు, ఆనందం సమృద్ధిగా ఉండాలని అన్నారు.ముధోల్ మాజీ ఎంపీపీ ఇజాస్ అహ్మద్ మాట్లాడుతూ ప్రజల పట్ల మీరు చూపిస్తున్న ఆధార అభిమానాలు స్థిరస్థాయిగా ఉండాలని భగవంతుడు మీకు ఆయురారోగ్యాలు కలిగించి నిరంతరం ప్రజాసేవలో అంకితం కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో,ముధోల్ మండలం లోని బ్రహ్మనగావ్ మాజీ సర్పంచ్ రామ్ రెడ్డి, ముధోల్ మాజీ ఎంపీటీసీ సరళ శ్రీనివాస్ గౌడ్, ముధోల్ మండల మాజీ కోఆప్షన్ సభ్యులు మక్దూం,స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు,ముధోల్ మండలంలోని వివిధ గ్రామాల మాజీ సర్పంచులు కార్యకర్తలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## హెచ్ ఐ వి పై అవగాహన

**సోన్, ఆగస్టు 6 సూర్య మేజర్ న్యూస్:** సోన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం హెచ్ఐవి పై అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రతి ఒక్కరూ హెచ్ఐవీ పరీక్షలు చేయించుకోవాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి విజయ్ కుమార్, జిల్లా ఎడిషన్ నియంత్రణ సంస్థ జిల్లా పర్యవేక్షకుడు అనిల్ కుమార్ అన్నారు. హెచ్ఐవి వ్యాధి సోకకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎఫ్ ఐ సి టి సి లో హెచ్ఐవి పరీక్షలకు సంబంధించిన రికార్డులను పరిశీలించి పరీక్షలు పెంచే విధంగా కృషి చేయాలని సూచించారు. అనంతరం హెచ్ఐవి నివారణ పద్ధతులను సూచించే గోడ ప్రతులను వైద్యులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వైష్ణవి, స్టాఫ్ నర్స్ సునీత, డి ఎస్ ఆర్ సి కౌన్సిలర్ శ్రీనివాస్, ల్యాబ్ టెక్నీషియన్ లక్ష్మారెడ్డి, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీల్లో నైపుణ్యాన్ని చూపించి జిల్లాకు మంచి పేరు తేవాలి

### మంచిర్యాల్ జిల్లా అత్య పాత్యా అధ్యక్షులు గాండ్ల సమ్మయ్య

**రామకృష్ణాపూర్, ఆగస్ట్ 06, సూర్య మేజర్ న్యూస్**

క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రామకృష్ణాపూర్ పట్టణంలో గల ఠాకూర్ స్టేడియంలో నిర్వహించిన మంచిర్యాల్ జిల్లా అత్య పాత్యా అసోసియేషన్ సబ్ జూనియర్ బాల,బాలికల జిల్లా జట్టు ఎంపిక పోటీలలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. రేపటి బావి భారత ఒలంపిక్ పథకాల విజేతలు మీలో ఎందరో ఉన్నారని గ్రామస్థాయిలో ఉన్న క్రీడా రత్నాలను వెలుగు తీయడం కోసం ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలను,కొత్త క్రీడా పాలసీలను ప్రవేశపెడుతుందని దాన్ని సద్వినియోగం చేసుకొని మీరు ముందుకు కొనసాగాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జైపూర్ మందమర్రి లక్షట్ పేట చెన్నూర్ బెల్లంపల్లి జన్నారం మండలాల నుండి సుమారు 150 మంది బాల బాలికలు హాజరయ్యారని వీళ్ళ నుండి పదో తారీకు హైదరాబాదులోని సరూర్ నగర్ స్టేడియంలో జరగనున్న రాష్ట్ర రాష్ట్రస్థాయి పోటీల్లో అదే మంచిర్యాల జిల్లా జట్టు పాల్గొంటుందని ఆయన తెలిపారు. ఇక్కడ ఎన్నికైన బాల బాలికల జట్టు వివరాలను జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దపల్లి ఉప్పలయ్య ప్రకటించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కనపర్తి రమేష్ సంతోష్ దేవేందర్, కోశాధికారి దంతుల వర్ష, గురుకుల పిడి మల్లిక, సోనీ, వైశాలి రాజలింగు,రఘు,రాము తదితరు పాల్గొన్నారు.

# విద్యారంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని యు ఎస్ ఎఫ్ ఐ ధర్నా.

**మంచిర్యాలటౌన్,సూర్య మేజర్ న్యూస్:**

విద్యారంగంలో నెలకొన్న సమస్యల ను పరిష్కరించాలని,పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ ను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం మంచిర్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు యు ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో ధర్నా చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు తాటికొండ రవి మాట్లాడుతూ గత ప్రభుత్వం విద్యారంగానీ పూర్తిగా విస్మరించిందని అన్నారు.అనేక సందర్భాల్లో గొప్ప మాటలు మాట్లాడిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం నడుస్తున్న, ఇప్పటివరకు దాదాపు ఎనిమిది వేల కోట్ల రూపాయల కు పైగా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకపోవడం తమ అసమర్ధ పాలనకు నిదర్శనమని అన్నారు.కోట్లాది రూపాయలు అనేక కార్యక్రమాలకు ప్రచార అర్భాటలకు ఖర్చు చేస్తున్న ఈ ప్రభుత్వం సమాజ అభివృద్ధి కోసం ముందు బాగాన ఉన్న విద్యారంగాన్ని కి బడ్జెట్ ఎందుకు కేటాయించడం లేదని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు సంవత్సర కాలంలో 90 మంది పైగా విద్యార్థులు చనిపోయినప్పటికీ వారి కుటుంబాలను పరామర్శించకపోవడం దుర్మార్గమన్నారు. ఎంతసేపు ప్రభుత్వం ఓట్ల రాజకీయాలపై ఉన్న శ్రద్ధ విద్యారంగంపై ఉండకపోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. రాష్ట్ర




ప్రభుత్వానికి పోలీసులు వత్తాసు పలికే విధంగా వ్యవహరించడం సరైనది కాదని అన్నారు.భవిష్యత్తులోనైనా వారి వైఖరి మార్చుకోవాలని ఈ సందర్భంగా వారిని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం యొక్క వైఫల్యాలను పెద్ద ఎత్తున విద్యార్థుల వద్దకు తీసుకెళ్లి భవిష్యత్తులో పెద్ద ఎత్తున కార్యక్రమాలను చేస్తామని హెచ్చరించారు.పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్,ఫీజు రియంబర్స్మెంట్ ను తక్షణమే విడుదల చెయ్యాలి అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న గెస్ట్ లెక్చరర్స్ పోస్టులను భర్తీ చేయాలి అన్నారు.అద్దె భవనాలలో కొనసాగుతున్న సంక్షేమ హాస్టల్స్,గురుకులాలకు సొంత భవనాలను ఏర్పాటు చేసి,విద్యార్థులకు తక్షణమే సరైన మౌలిక వసతులు కల్పించాలి అన్నారు. యూనివర్సిటీలో ఖాళీగా ఉన్న ప్రొఫెసర్ ఇతర పోస్టులను తక్షణమే భర్తీ చేయాలి అన్నారు.ప్రభుత్వ విద్యా రంగ అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేయాలి అన్నారు.గురుకులాలలో చనిపోయిన కుటుంబాలను ప్రభుత్వం తక్షణమే పరామర్శించి,ఆ కుటుంబాలను ఆదుకోవాలిని డిమాండ్ చేశారు.అద్దె భవనాల కొనసాగుతున్న సంక్షేమ హాస్టళ్లకు, గురుకులాలకు,డిగ్రీ కళాశాలలకు, జూనియర్ కళాశాలకు,సంత భవనాలను నిర్మించాలి అన్నారు.ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలకు వత్తాసు పలుకుతున్న విద్యాధికారులను విధులను తొలగించాలి అన్నారు.మంచిర్యాల జిల్లా బీసీ బాలుర వసతి గృహాలను నూతనంగా హాస్టల్లో ఏర్పాటు చేయాలి అని డిమాండ్ చేశారు.అలాగే సీట్లను పొడిగించాలి అన్నారు.మంచిర్యాల జిల్లా ఎస్సీ బాలికల వసతి గృహంలో వాటర్ సౌకర్యం కల్పించాలి అన్నారు.మంచిర్యాలలో ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేయాలి అన్నారు.దండేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలి డిమాండ్ చేశారు.ధర్నా నిర్వహిస్తున్న వారిని పోలీస్ లు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా కార్యదర్శి మిట్టపల్లి తిరుపతి,జిల్లా ఉపాధ్యక్షులు మణిచెరణ్,జిల్లా నాయకులు రెహమాన్,సంజయ్, ఆకాష్,వెంకటచరణ్, దినేష్ ,కార్తీక్,మణిదీప్, సంజయ్,అనిల్,సిద్ధార్థ,కార్యకర్తలు,వివిధ కళాశాలల విద్యార్థులు పాలుగోన్నారు.

## పేద,మారుమూల,అభాగ్య రోగులకు ఆర్.ఎంపీలే దేవుళ్ళు

**కాగజ్నగర్ ,ఆగస్టు 6 , సూర్య మేజర్ న్యూస్:**

మారుమూల గిరిజన తాండాలలోనూ, సాధారణ వైద్య సదుపాయాలు లేని ప్రాంతాల్లోనూ ఆర్.ఎం.పి వైద్యులు ప్రజల ప్రాణాలకు రక్షగా నిలుస్తున్నారు. గ్రామస్థుల తొలి ఆశ, అత్యవసర పరిస్థితుల్లో తొలి అండగా నిలిచే వ్యక్తులు ఈ ఆర్.ఎం.పి లే కావడం గర్వకారణం.ఇటీవల కాగజ్ నగర్ మండలం



ఊట్పెల్లి గ్రామానికి చెందిన గిరిజన తాండాలో నివసిస్తున్న ఓ గర్భిణీకి అత్యవసర శస్త్రచికిత్స అవసరమై రెండు యూనిట్ల రక్తం తక్షణమే కావలసిన పరిస్థితి ఎదురైంది. ఆ సమయంలో స్థానిక ఆర్.ఎం.పి వైద్యుడు తౌటం శ్రీనివాస్ మానవతా దృక్పథంతో స్పందించి, వంగరి ప్రవీణ్ సమన్వయంతో రక్తదాతలను సంప్రదించి వెంటనే మొదటి యూనిట్ రక్తాన్ని సమకూర్చారు. శస్త్రచికిత్స జరిగేంత వరకు తానే అక్కడే ఉండి గర్భిణీకి మానసిక భరోసా కలిగించారు. తరువాత రెండవ యూనిట్ రక్తాన్ని కూడా స్వచ్ఛంద దాతల ద్వారా అందించి, గర్భిణీ ప్రాణాలను కాపాడారు.ఈ ఘటన ద్వారా, ఆర్.ఎం.పి లు కేవలం వైద్యులుగా మాత్రమే కాకుండా, జీవరక్షకులుగా మారుతున్నారని మరోసారి రుజువైంది. గ్రామ ప్రజల నమ్మకాన్ని చూరగొన్న ఈ వైద్యులు, ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండా సేవే ధర్మంగా నమ్ముకుని పనిచేస్తున్నారు.ప్రతి గ్రామానికీ ఒక ఆర్.ఎం.పి అంటే, ప్రజలకు ఒక నమ్మకము , ఒక రక్షణ కవచం. ఈ దేశంలో మారుమూల ప్రాంతాల ప్రాణ రక్షణలో ఆర్.ఎం.పి వైద్యుల పాత్ర అమూల్యం.మానవత్వాన్ని నిలబెట్టిన తౌటం శ్రీనివాస్, వంగరి ప్రవీణ్ మరియు సహాయహస్తం అందించిన రక్తదాతలకు హృదయపూర్వక అభినందనలు తెలియచేసిన గ్రామస్థులు.

## గురుకృపా ఒకేషనల్ జూనియర్ కళాశాలలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

**భైంసా టౌన్,ఆగస్ట్ 06,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణంలోని గురుకృపా ఒకేషనల్ జూనియర్ కళాశాలలో తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ ముష్కం రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ సాధనలో తన సర్వస్వాన్ని అర్పించిన మహనీయుడు కొత్తపల్లి జయశంకర్ అని తెలిపారు. అంతేకాకుండా నీళ్లు,నిధులు, నియామకాలలో తెలంగాణ ప్రజానీకానికి జరుగుతున్న అన్యాయాన్ని ప్రజలలో ఆలోచింపజేసి తెలంగాణ రాష్ట్ర సాధనకు కృషిచేసిన మహోన్నత వ్యక్తి జయశంకర్ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సాయినాథ్,అధ్యాపకులు శ్రీదేవి,హరిత,మధు మరియు విద్యార్థులు ఉన్నారు.

## రహదారికి మరమత్తులు చేయించిన ఎస్ ఐ

**భీమిని,సూర్య మేజర్ న్యూస్:**

రామగుండం పోలీస్ కమిషనరేట్ బెల్లంపల్లి సబ్ డివిజన్ భీమిని పోలీస్ స్టేషన్ పరిధిలోని పెద్దపీట మరియు రాజారాం గ్రామాల మధ్య ఉన్న రహదారి మొన్న కురిసిన వర్షాలకు దెబ్బతినడం జరిగినది .రహదారి మధ్యలో పెద్ద రంధ్రం ఏర్పడినది. ఈ విషయం తెలుసుకున్న భీమిని ఎస్ ఐ విజయ్ కుమార్ బుధ వారం.. స్వయంగా వెళ్లి రహదారిని పరిశీలించి ట్రాక్టర్ తో ఇసుక మరియు మట్టి తెప్పించి,రహదారి కి మరమత్తులు చేయించినాడు.పెద్దపీట మరియు రాజారాం గ్రామాల మధ్య ఉన్న రహదారి ని బాగుచేసి ప్రజల రోడ్డు మార్గాన్ని సుగమం చేసినారు.

## జిల్లా ఖజానా కార్యాలయంలో ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు.

**నిర్మల్ ఆగస్టు 6, సూర్య మేజర్ న్యూస్:** కలెక్టరేట్ లోని జిల్లా ఖజానా కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఖజానా శాఖ అధికారులు ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు నివాళులు అర్పించారు. డిటిఓ సరోజ మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమ సమయంలో తన రచనలు ప్రసంగాల ద్వారా ఎంతో మందిని ఉద్యమం వైపు ముందుండి నడిపించారని అన్నారు. తెలంగాణకు ఉమ్మడి రాష్ట్రంలో జరిగిన నీళ్లు, నిధులు, నియామకాలలో జరిగిన అన్యాయాలు తెలంగాణ సమాజం ముందు ఉంచి, ప్రజలను జాగృతం చేశారని అన్నారు.ఈ కార్యక్రమంలో గజిటెడ్ ఉద్యోగుల సంఘం జిల్లా కార్యదర్శి దాత్రిక రమేష్, అధికారులు శ్యాంసుందర్, రవిచందర్, సుజన్, ఫహీం, విజయ్ కుమార్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాల ఆవరణలో మొక్కలు నాటిన ఎమ్మెల్యే,ఫారెస్ట్ అధికారులు.

**నేరేడుగొండ ఆగస్టు 6 సూర్య మేజర్ న్యూస్.** మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం అటవీ శాఖ అధికారులు నిర్వహించిన వనవోత్స కార్యక్రమానికి ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ముఖ్యఅతిథిగా హాజరైనారు. విద్యార్థులు అధికారులతో కలిసి మొక్కలు నాటారు. సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ నాటిన మొక్కను ప్రతి ఒక్కరు కాపాడుకోవాలని అలాగే పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అని అన్నారు. కళాశాల సిబ్బంది ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ను శాలువాతో సన్మానించారు. కళాశాలలో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే అనిల్ జాదవ్ దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో అటవీశాఖ అధికారులు, మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, ఏ రవీందర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, డాక్టర్ జహీర్, శివారెడ్డి, విలాస్, కళాశాల అధ్యాపకులు సుభాష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ఒకే కుటుంబం, ఒకే గమ్యం, ఒకే లక్ష్యం అనే నినాదం పేరుకేనా ?

**- కార్మికుల ప్రాణాలు పోతున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పట్టింపు ఏది ?**

**- ప్రమాదల నివారణకు సి&ఎండీ చైర్మన్, డైరెక్టర్లకు, సేఫ్టి జీఎం జోక్యం చేసుకోవాలి - జిఎం కార్యాలయం ముందర సిపిఎం ధర్నా- సిపిఎం జిల్లా కార్యదర్శి సంకె రవి**




**మందమర్రి, ఆగస్టు 6, సూర్య మేజర్ న్యూస్.**

సింగరేణిలోని మందమర్రి, శ్రీరాంపూర్, బెల్లంపల్లి ఏరియాలలోని అన్ని విభాగాల్లో పనిచేస్తున్న పర్మనెంట్, కాంట్రాక్టు కార్మికులు విది నిర్వహణలో అనేక ప్రమాదాలు జరిగి మరణించడం, గాయలపాలు అవుతున్నప్పటికీ రక్షణ చర్యలు చేపట్టడంలో సింగరేణి యజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి సంకె రవి ఆరోపించారు. బుధవారం సిపిఎం ఆధ్వర్యంలో జిఎం కార్యాలయం ముందర ధర్నా నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం సింగరేణిలో రక్షణ చర్యలు చేపట్టాలని కార్మికుల పని స్థలాలను సౌకర్యాలు మెరుగుపరిచేలా చర్యలు చేపట్టాలని పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఏరియా పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్ కు అందజేశారు. అనంతరం సంకె రవి మాట్లాడుతూ సింగరేణి సంస్థను లాభాల బాటలో నడిపిస్తున్న కార్మికుల ప్రాణాలను కాపాడడంలో మాత్రం సింగరేణి యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. బొగ్గు ఉత్పత్తి, లాభాలపై చూపిన శ్రద్ధ కార్మికుల ప్రాణాలను కాపాడటంలో, రక్షణ వ్యవస్థను పటిష్టం చెయ్యడంలో చూపడం లేదని, రక్షణ సూత్రాలను యాజ మాన్యం పాటించడం లేదని ఆరోపించారు. పని ప్రదేశాల్లో కార్మికుల ఇబ్బందులను పట్టించుకోవడం లేదని, కాల పరిమితి నిండిన చెడిపోయిన యంత్రాలతో పని చూపిస్తూ ప్రమాదాలకు కారణం అవుతున్నారనీ ఆగ్రహం వ్యక్తం చేశారు. గని ప్రమాదాలు, కారణాలు, రక్షణ వ్యవస్థ పని తీరుపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలని, జాగ్రత్తల కోసం తక్షణమే అన్ని పర్మనెంట్, కాంట్రాక్టు యూనియన్లతో, నిపుణులతో, సీనియర్ కార్మికులతో సమావేశాలు ఏర్పాటు చేయాలని అలాగే ప్రమాదాలకు బాధ్యులుగా స్థానిక అధికారులపై చర్యలు తీసుకోవాలనీ, డీజీఎంఎస్ తో జరిగే త్రిసభ్య కమిటి సమావేశంలో అన్ని కార్మిక సంఘాలను, కాంట్రాక్టు కార్మిక సంఘాలను పిలవాలనీ, ప్రతి షిఫ్ట్ లో సెప్టి అధికారులను నియమించి, పని ప్రదేశాల్లో పటిష్ఠమైన రక్షణ చర్యలు తీసుకోవాలనీ, ప్రతి విభాగం వద్ద ప్రాథమిక వైద్యంతో పాటు,అంబులెన్స్ లు, స్ట్రేచ్చర్లు, ఆక్సిజన్, ఫస్ట్ ఎయిడ్ స్టేషన్ ఏర్పాటు చేయాలని, బెల్లంపల్లి, రామకృష్ణపూర్ ఏరియా ఆసుపత్రుల్లో అన్ని రకాల వైద్య నిపుణులతో పాటు, తగినంత సిబ్బందిని నియమించాలనీ, ప్రమాదాలు జరిగినప్పుడు అంబులెన్స్ తో పాటు డాక్టర్లను ప్రమాదం జరిగిన ప్రాంతానికి పంపించాలనీ, కార్మికుల రక్షణ సంక్షేమానికి నిధులను పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోమాస ప్రకాష్, బోడెంకి చందు, జిల్లా కమిటీ సభ్యులు దూలం శ్రీనివాస్, గోమాస అశోక్, సామల ఉమారాణి, నాయకులు దాగం శ్రీకాంత్, మహేందర్, సిడాం సమ్మక్క, బి రమాదేవి, నిర్మల, సిడాం జంగుబాయి, కె రాజేశం, రాజలింగు, పోశం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

**రామకృష్ణాపూర్, ఆగస్ట్ 06, సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ సిద్ధాంతకర్తగా పేరుపొందిన ప్రొఫెసర్. జయశంకర్ జయంతి వేడుకలను చెన్నూరు నియోజవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి డాక్టర్ రాజా రమేష్ ఆధ్వర్యంలో క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని



జయశంకర్ చౌరస్తా వద్ద ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకల్లో భాగంగా బుధవారం ఉదయం జయశంకర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ రాజా రమేష్ మాట్లాడుతూ.. హనుమకొండ జిల్లా, ఆత్మకూరు మండలం పెద్దాపూర్ గ్రామశివారు అక్కంపేటలో జన్మించారు. జయశంకర్ తెలంగాణ ఉద్యమానికే తన జీవితాన్ని అంకితం చేసి ఆజన్మ బ్రహ్మచారిగా జీవించారు. ఆర్థికశాస్త్రంలో పీహెచ్‌డి పట్టా పొంది, ప్రిన్సిపాల్‌గా, రిజిస్ట్రార్‌గా పనిచేసి కాకతీయ విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ వరకు ఉన్నత పదవులు పొందారు.తెలంగాణ ఉద్యమానికే తన జీవితాన్ని అంకితం చేసి ఆజన్మ బ్రహ్మచారిగా మిగిలిపోయాడు.1969 తెలంగాణా ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నాడు, మలి దశ తెలంగాణ ఉద్యమం లో కె.సి.ఆర్‌కు సలహాదారుగా, మార్గదర్శిగా తోడ్పాటు అందించాడు. తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతపై ఆయన పుస్తకాలు రాశాడు. తెలంగాణలోనే కాకుండా, దేశంలోని ఇతర ప్రాంతాల్లో, విదేశాల్లో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకత గురించి ఆప్రసంగాలు చేశాడు. జయశంకర్ తన ఆస్తిని, జీవితాన్ని తెలంగాణ కోసం అంకితం చేశాడు.అబ్ తొ ఏక్ హీ ఖ్వాయిష్ హై,వొ తెలంగాణ దేఖ్‌నా ఔర్ మర్‌జానా' (ఇప్పుడైతే నాకు ఒకే కోరిక మిగిలింది. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కళ్ళారా చూడాలి, తర్వాత మరణించాలి) అని అనేవాడు.విదేశాల్లో తెలంగాణ ఉద్యమాన్ని నడిపిన తెలంగాణ ఉద్యమాన్ని గల్లీ నుంచి ఢిల్లీదాకా, ఢిల్లీ నుంచి అమెరికా దాకా వ్యాప్తిచేయడంలో ఆయన పాత్ర మరవలేనిది.విద్యార్థి దశ నుంచే తెలం'గానం'ఆచార్య జయశంకర్ విద్యార్థి దశ నుంచే తెలంగాణకు జరుగుతోన్న అన్యాయాల పట్ల,అసమానతల పట్ల తీవ్రంగా పోరాటం చేశారు.తెలంగాణ వాణిని బలంగా వినిపించిన మేధావి కొత్తపల్లి జయశంకర్. అధ్యాపకునిగా, పరిశోధకుడిగా ఆయన ఏం చేసినా తెలంగాణ కోణంలోనే నిత్యం ఆలోచించి ఆచరించే మహనీయుడు. తెలంగాణ విషయంలో ఆయన చెప్పని సత్యం లేదు. జాతీయ, అంతర్జాతీయ వేదికల మీద, విశ్వవిద్యాలయాల పరిశోధనా సంస్థల సభలో, సమావేశాల్లో తెలంగాణ రణన్నినాదాన్ని వినింపించిన పోరాట శీలి అని చెప్పటం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సుదర్శన్ గౌడ్, సీనియర్ నాయకులు రామిడి కుమార్,పోగుల మల్లయ్య, రేవెల్లి ఓదెలు, జిలకర మహేష్, గద్దం రాజు, జక్కనబోయిన కుమార్, మూర్తి, అర్నె సతీష్, పైతార్ ఓదేలు, మీనయ్య, కొండ కుమార్, పిల్లి సతీష్, కలువల సతీష్,యువ నాయకులు రామిడి లక్ష్మీ కాంత్, చంద్ర కిరణ్, గోనె రాజేందర్, మని, శివ, కురుమ దినేష్, రాజేందర్, శ్రీకాంత్, పులి వెంకటేష్, మాజీ కో-ఆప్షన్ సభ్యురాలు రజియా,మహిళా నాయకురాల్లు పూరెల్లి రాజేశ్వరి, జలంపల్లి స్వరూప, తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణాలు పోతే గాని పట్టించుకోరా...డాక్టర్ సాప పండరి

**-11 కెవి విద్యుత్ తీగల ప్రమాదానికి గురైన పారిశుద్ధ్య కార్మికుడు**

**- ఎస్.జె.డబ్ల్యూ.హెచ్.ఆర్.సి రాష్ట్ర ప్రతినిధులు డాక్టర్ సాప పండరి,బైంసా మండల ప్రతినిధి ఆడేళ్ళి సాయి కిరణ్**

**కుబీర్,ఆగస్ట్ 06,సూర్య మేజర్ న్యూస్**

కుబీర్ మండల కేంద్రంలోని న్యూ ఆబాది కాలనీలో సుమారు 40 ఇళ్ల మీదుగా 11 కెవి విద్యుత్ తీగలు కిందికి వేలాడుతూ వెళ్తున్నాయని, ప్రాణాలకు ప్రమాదం పొంచి ఉందని,గతంలో 8 సంవత్సరాల కిందట 8 ఇల్లు పూర్తిగా దగ్ధమయ్యాయని, తినే ధాన్యము, కట్టుకునే గుడ్డలు, వాడుకునే వస్తువులు పూర్తిగా మాడి మసి అయ్యాయని, ఆ సమయంలో పోలీసు సిబ్బంది, తహసిల్దార్, ఎంపీడీవో గార్లు కేసు నమోదు చేసి బాధితులకు అండగా ఉంటామని హామీ ఇచ్చి చేతులు దులుపుకున్నారనీ కాలనీవాసులు పేర్కొన్నారు.పది సంవత్సరాల కిందట పది సంవత్సరాల అమ్మాయి స్లాబుపై ఆటలాడుతుండగా, అనుకోకుండా చేతులు తీగలకు తగలడంతో తీవ్ర గాయాలపాలై, లక్షలు ఖర్చుపెట్టగా ప్రాణాపాయం నుండి బయటపడిందని స్థానికులు చెబుతున్నారు.మూడు సంవత్సరాల కిందట 4 లక్షల 60 వేల రూపాయలు విద్యుత్ శాఖకు డిడి రూపంలో చెల్లిస్తే తీగలను తొలగిస్తామని హామీ ఇవ్వడంతో, కూలి పని చేసుకునే సామాన్యులు అందరూ కలిసి డిడి కూడా తీశారు. డిడి కట్టి మూడు సంవత్సరాల అయినప్పటికీని, ఇప్పటి వరకు విద్యుత్ తీగలను తొలగించక పోవడానికి గల కారణం ఏమిటని సామాన్యులు సైతం నివ్వెర పోతున్నారు. వెంటనే అధికారులు స్పందించి 11 కెవి విద్యుత్ తీగలను తొలగించాలని కోరుకుంటున్నారు.సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ తెలంగాణ రాష్ట్ర ప్రతినిధి డాక్టర్ సాప పండరి, బైంసా మండల ప్రతినిధి ఆడేలోల్ల సాయికిరణ్ అంబాదాస్ ను పరామర్శించి, చాలీచాలని వేతనానికి పనిచేస్తున్న కార్మికుడు ప్రస్తుతం మూడు నెలల వరకు ఇంటి దగ్గరే విశ్రాంతి తీసుకోవాలని చెప్పడంతో, కుటుంబ భారం గురించి ఆలోచిస్తున్నారు. కాబట్టి ప్రభుత్వం అంబదాస్ కుటుంబాన్ని పూర్తిగా ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని డాక్టర్ సాప పండరి తెలియజేశారు.ఇప్పటి వరకు పంచాయతీ సెక్రటరీ జాడే గౌతం,ఎం.పి.ఓ మోహన్ సింగ్ తప్ప మిగత ఏ ఉన్నత అధికారులు కనీసం స్పందించలేదని కుటుంబీకులు చెబుతున్నారు.



## వృద్ధులతో ఒక రోజు....

**- అనాథ వృద్ధులతో ఆత్మీయతను పంచుకున్న ఎఫ్&ఏ విభాగం**

**శ్రీరాంపూర్,సూర్య మేజర్ న్యూస్**

మంచిర్యాల కార్పోరేషన్ సిసిసి నస్పూర్ పరిధిలోని ఆర్ కె-5 కాలనీ బ్యారెక్స్‌లోని శ్రీ సాయి అనాథ వృద్ధాశ్రమంలో శ్రీరాంపూర్ ఏరియా జీఎం కార్యాలయంలోని ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ విభాగపు అధికారులు , సిబ్బంది బుధవారం మధ్యాహ్న భోజనాన్ని ఈ అనాథ వృద్ధులతో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఫైనాన్స్ మేనేజర్ జి నరేష్ మాట్లాడుతూ శ్రీ సాయి వృద్ధాశ్రమంలోని వృద్ధులతో ఆత్మీయంగా ఒకో రోజు గడపడం చాలా సంతోషంగా ఉన్నదని అన్నారు.వృద్ధులకు సేవ చేయడం చాలా గొప్ప విషయమని,వీరందరి బాగోగులను చూసుకుంటున్న ఆశ్రమ నిర్వాహకులను అబినందించారు. ఈ సందర్భంగా ఆశ్రమ జనరల్ సెక్రెటరీ మిట్టపెల్లి మధు మాట్లాడుతూ మంచి మనస్సుతో శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలోని ఫూనాన్స్ అండ్ ఎకౌంట్ అధికారలు,సిబ్బంది ఆశ్రమంలో అన్నదానం చేయడమే కాకుండా వారితో కలిసి భోజనం చేయడం చాలా సంతోషకరమైన విషయమని,వృద్ధులకు మేము ఉన్నామనే భరోసాను కల్పించి,వృద్దులలో సంతోషాన్ని కలిగించినందుకు ఆశ్రమ నిర్వాహకుల తరుపున కృతజ్ఞతులు తెలుపుతున్నామని అన్నారు.భవిష్యత్తులో సైతం ఇలాంటి కార్యక్రమాలను చేస్తామని చెప్పడం వారి ఉదారతకు నిదర్శనమని కొనియాడారు.ఈ కార్య క్రమంలో ఆగయ్య,జమాల్,మల్లయ్య,శ్రీరాంపూర్ జనరల్ మేనేజర్ కార్యాలయం షైనాన్స్ అండ్ ఎకౌంట్ సెక్రెటరీ రాంచెందర్,అధికారులు ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## తహసిల్దార్ జ్యోతి కి ఘన నివాళులు

**మందమర్రి, ఆగస్టు 6, సూర్య మేజర్ న్యూస్.**

మంచిర్యాల జిల్లాలోని నెన్నెల మండలం తహసీల్దార్ జ్యోతి మంగళవారం గుండెపోటుతో మృతి చెందగా ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని మందమర్రి మండల తహసిల్దార్ పనకంటి సతీష్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో జ్యోతికి నివాళులు అర్పించారు. బుధవారం తహసిల్దార్ కార్యాలయంలో కార్యాలయ సిబ్బందితో కలిసి తహసిల్దార్ జ్యోతి ప్రియదర్శిని మృతికి సంతాపం ప్రకటిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ సతీష్ కుమార్ శర్మ మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలోని వివిధ మండలాలలో తహసీల్దార్ గా విధులు నిర్వహించి, ప్రస్తుతం నెన్నల్ మండలంలో తహసిల్దార్ గా విధులు నిర్వహిస్తున్న జ్యోతి ప్రియదర్శిని మంగళవారం గుండె పోటుతో తీవ్ర అస్వస్థకు గురై పరమపదించారని తెలిపారు. ప్రజలకు చక్కటి సేవలందించి, ప్రజల మన్ననలు పొందారని, విధి నిర్వహణలో జ్యోతి తనదైన ముద్ర వేసుకున్నారని, ఆమె మృతి బాధాకరమని విచారం వ్యక్తం చేశారు. ఈ సంతాప సభలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ గణపతి, తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.